(This question paper contains 2 printed pages)

Roll No.

Sl. No of Question Paper: 3768

Unique Paper Code: 72082808

FC

Name of the Paper: Language Communications, Mode of Communications, Reading & Understanding

Name of the Course: Ability Enhancement Compulsory Course-I (Telugu)

Semester: I

**Duration:** 3 Hours

**Maximum Marks:** 75

**Instructions for the Candidates:** Write your Roll No. on the top immediately on receipt of this Question Paper.

1. పోటీ పరీక్షలలో ముఖ్యప్రశ్న అయిన లేఖారచనలోని మెళకువలను వివరిస్తూ మీ తమ్మునికి ఒక ఉత్తరం వ్రాయండి.

లేదా

విద్యార్థి సంఘం ఎన్నికలలో విజయాన్ని సాధించిన సంతోషవార్తతో మీ తండ్రిగారికి లేఖను వ్రాయండి. 15

2. ఒక సబ్బుల కంపెనీ అధ్యక్షునిగా సంస్థ ఉద్యోగులను ఉద్దేశించి వార్షికోత్సవంలో మీ ప్రసంగపాఠాన్ని కూర్చండి.

లేదా

పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా గణతంత్ర దినోత్సవం నాటి సభలో విద్యార్థులతో ఉపన్యసించండి. 15

3. టి.వి. కార్యక్రమాలలో పసిపిల్లలలో కల్పిస్తున్న అనారోగ్యకరమైన పోటీ మనస్తత్వాన్ని గురించి ఇద్దరు విద్యార్థినుల సంభాషణను రూపొందించండి.

లేదా

ఇటీవల విడుదలైన ఒక చలనచిత్రాన్ని గురించి ఇద్దరు విమర్శకుల విరుద్ధాభిప్రాయాల చర్చను కూర్చండి. 15

4. ఈ క్రింది రచనను చదివి,దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలను వ్రాయండి:

ఆధునిక సాహిత్యానికి వేగుచుక్క గురజాడ. కొత్తపాతల మేలుకలయికతో తెలుగువారి మత్తువదలగొట్టిన భావవిప్లవకారుడు గురజాడ. ఏ తరానికి అవసరమైన సాహిత్యాన్ని ఆ తర మే సృష్టించుకొంటుందన్న సూక్తికి కన్యాశుల్కం నాటకం ఒక ప్రత్యక్ష నిదర్శనం. తెలుగులో సాంఘిక నాటకాలు, స్వతంత్ర నాటకాలు, సామాజిక సమస్యలు చిత్రింపబడిన నాటకాలు లేని లోటును కన్యాశుల్కం పూరించింది. ఇది 1897లో ప్రచురింపబడింది. అంతకుముందే 1892లో విజయనగరంలో ప్రదర్శింపబడింది. కొన్ని మార్పులతో 1909లో రెండవసారి ముద్రింపబడింది.

కన్యాశుల్కం తెలుగువారి జీవనాన్నీ, వాతావరణాన్నీ, మనుషుల శ్వాసనిశ్వాసాల్నీ, ఆంతరికవ్యధల్నీ, భ్రష్టుపట్టిన మానవస్వభావాల్నీ ఆవిష్కరించే మొదటి సాంఘికనాటకం. ఆనాటి హేయమైన మానవనైజాలూ, జీవచ్ఛవాల్లాంటి బాలవితంతువులూ, సారామత్తులో ఉండే బైరాగులూ, దొంగ సాక్షులూ, వేశ్యాలూ, లాయర్లూ ... నాటి సంక్షుభిత సమాజ సమగ్రస్వరూపాన్ని గురజాడ ఫోటోతీసి మనముందుంచారు.

ఈ నాటకంలోని కథావస్తువు సంఘసంస్కరణకి ఉద్దేశించింది. అందులోని ముఖ్యాంశాలివి: చిన్నపిల్లల్ని ముసలివాళ్ళకిచ్చి పెళ్ళిచేయటం. వేశ్యావృత్తి హైన్యత, స్త్రీల దుఃస్థితి, పెద్ద మనుషులుగా చలామణీ అయే కుహనామేధావులు. కన్యాశుల్కం తీసుకోవడంలో ఉచితానుచితాలూ, న్యాయాన్యాయాలూ లేవు. అభం శుభం తెలియని ఆడపిల్లకి అమానుషంగా పెళ్ళిచెయ్యడం వెనుక ఉన్నది ధనవ్యామోహం. వీటిని గురజాడ వెల్లడించారు.

పెద్దమనుషులుగా, విద్యావంతులుగా నటిస్తూ ఆదర్శాలకీ, ఆచరణలకీ పొంతనలేని వ్యక్తుల్ని గురజాడ చూసి గిరీశం, రామప్పంతులు వంటి పాత్రల్ని పొందుపరచారు. మోసాలు, అబద్ధాలు, సొంత డబ్బా, ఎలాగో అలా పబ్బం గడుపుకోడాలు ... వీటిని నాటకవస్తువులో ఉపాంగాలుగా చేశారు. ఆధునికత పేరుతో ఇంగ్లీషు చదువులపై గల వ్యామోహాన్ని వ్యక్తంచేశారు. ఈ నాటకంలోని వస్తువు మన సంస్కృతి రుగ్మతను హెచ్చరిస్తూ సంఘసంస్కరణ ఎంత అవసరమో వెల్లడిస్తుంది.

ఈనాటి వాళ్ళకి కన్యాశుల్కంలోని వస్తువు పాతది. అందులోని ప్రధానసమస్య అయిన కన్యాశుల్కం ఈనాడు లేనే లేదు. కన్యాశుల్కం స్థానంలో వరకట్నం వచ్చింది. చిన్నపిల్లలకి పెళ్ళిళ్ళు కూడా లేవు. వేశ్యాలకి చదువు, తెలివి, సంపద పోయి దౌర్భాగ్యమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. అయినా ఈనాటికీ ఈ నాటకం జనాదరణ పొందడానికి కారణం ఈ నాటకాన్ని ఒక సజీవ సాహిత్యప్రక్రియగా గురజాడ రూపొందించడమే. ఆయనలోని కళాప్రతిభ కూడా ఒక ముఖ్యకారణం. పారల తీరుతెన్నులు, సంభాషణలలోని నైపుణ్యం నాటకాన్ని సజీవం చేశాయి. ఈ నాటకాన్ని ఒక సాంఘిక అధిక్షేప నాటకమని గాని, సాంఘిక ఇతిహాస నాటకమని గాని అనవచ్చును.

*<@ ప్రశ్నలు @>*

1. కన్యాశుల్కములో చిత్రింపబడిన సాంఘిక సమస్యలేవి?
2. గురజాడ కళాప్రతిభ నాటకంలో ఏ విధంగా నిరూపితమైంది?
3. గురజాడ రచనను అధిక్షేప నాటకమని ఎందుకన్నారు?
4. గురజాడను భావవిప్లవకారునిగా అభివర్ణించటంలోని ఔచిత్యం ఏమిటి?
5. కన్యాశుల్కములోని ఉపాంగవిషయాలను పరిశీలించండి. 3X5=15

5. ఈ క్రింది ప్రస్తావికను చదివి,*యాభై పదాలకు మించకుండా* మీ మాటలలో సంక్షిప్తం చేయండి:

శ్రీశ్రీ కథలు అందరి కథలలాంటివి కావు. అందులో కొంత కథాంశం ఉన్నా, వ్యాసలక్షణం కూడా ఉంటుందని విమర్శకులంటారు. ఆయన కవిత్వం వ్యాప్తిచెందినంతగా కథలు వ్యాప్తిచెందలేదు. విలియం సారోయిన్ కథలను ఆయన ఎక్కువగా అనువదించాడు. మొపాసా, ఎడ్గార్ ఆలెన్ పో, బ్రెటన్, కాఫ్కా వంటివారివి కూడా అనువదించాడు. చెహోవ్ 'ఛెర్రీ ఆర్చర్డ్' నాటకాన్ని 'సంపెంగతోట' అనే పేరుతో అనువదించాడని చెప్తారు. 'బెండయ్యగారి గది' అనే నాటకాన్ని,'విశాఖపట్టణం' అనే కావ్యాన్ని రాయాలని ఆయన అనుకున్నాడు. ఇలా వివిధసాహిత్యప్రక్రియలలో తన ప్రతిభాపాటవాలను అనితరసాధ్యమైన రీతిలో ప్రకటించినా శ్రీశ్రీని ఆంధ్రలోకం ప్రధానంగా కవిగా గుర్తించింది.

శ్రీశ్రీని ప్రజాకవి అంటారు. కొద్దిపాటి మహాప్రస్థాన గీతాలతోనే ఆయన చిన్ననాడే ఈ పేరు సంపాదించుకున్నాడు. వాటిలోని 'మహాప్రస్థానం','కవితా! ఓ కవితా!','జగన్నాథుని రథచక్రాలు' వంటి కవితలను చదివినప్పుడు శ్రీశ్రీ ఒక గొప్ప కవిగా మాత్రమే గాక ఒక మహాప్రవక్తగా కనిపిస్తాడు. పెద్ద పెద్ద పదాలు, సమాసాలు, పురాణ ప్రతీకలు అందరికీ అర్థం కావు. అయితే ఆ గేయాలందించిన స్ఫూర్తి వారి మనస్సులలో నిలిచిపోతుంది. ఆ విషయంలో శ్రీశ్రీతో పోల్చతగినవారు సాహిత్యంలో ఎంతోమంది ఉండరు. 15